## క్లుప్తంగా

### డ్రగ్స్‌రహిత సమాజాన్ని నిర్మిద్దాం

భువనగిరి క్రైం : డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడంలో యువతదే కీలక పాత్ర అని రూరల్ ఎస్ఐ సంతోష్ కుమార్ అన్నారు. మండలంలోని అనంతారం గ్రామంలో గల వాత్సల్య పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ బీఫార్మసీ కళాశాలలో విచక్షణతో కూడిన మొబైల్ వాడకం, తెలంగాణను డ్రగ్స్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర అనే అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలోవాత్సల్య ఇనిస్టిట్యూట్ చైర్మన్ ధరిపల్లి నవీన్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ బి.వెంకట్‌రెడ్డి, ఇంజినీరింగ్ కళాశాల ప్రినిపాల్ డాక్టర్ దుర్గా ప్రసాద్, ఇంచార్జ్ రామకష్ణ, అకాడమిక ఇంచార్జ్ సురేష్ పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులు సమాజ నిర్దేశకులు

మోటకొండూర్: ఉపాధ్యాయులు సమాజ నిర్దేశకులని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సుధగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. మండలంలోని వర్టూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల పదవీ విరమణ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజాభివృద్ధిలో వారి పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు సుధగాని రాజారాంను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వంగపల్లి కాంప్లెక్స్ సభాధ్యక్షులు ఎస్. క్రిష్టారెడ్డి, ప్రధానోపాధ్యాయులు ముత్తయ్య, వెంకటేష్, పాండురంగం, సత్యనారాయణ, పూర్ణ చందర్, గౌతమి, సుచిత పాల్గొన్నారు.

### కాలువ నిర్మించాలని వినతి

చౌటుప్పల్ : పట్టణంలోని ఊర చెరువు అలుగు కాలువ నుంచి వరద నీరు దిగువకు వెళ్లే విధంగా ఉత్తర భాగంలో ప్రత్యేకంగా కాలువను నిర్మించాలని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు కోరారు. ఈ మేరకు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుకు శనివారం వినతిపత్రం అందజేశారు. నాలుగు మీటర్ల వెడల్పు, రెండు మీటర్ల లోతుతో కాలువ నిర్మాణం చేయాల్సి ఉన్నప్పటికీ ప్రస్తుతం ఎస్‌హెచ్ అధికారులు నామమాత్రంగా నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. కాలువ చిన్నదిగా ఉండడంతో రానున్న రోజుల్లో వరద సంభవిస్తే పట్టణంలోని 12, 13, 14, 19 వార్డులు ముంపునకు గురయ్యే ప్రమాదముందని వినతిపత్రంలో పేర్కొన్నారు.

### సీపీఎం మండల కార్యదర్శిగా అంజయ్య

భువనగిరి రూరల్ : సీపీఎం భువనగిరి మండల కార్యదర్శిగా మండలంలోని చీమలకొండూర్ గ్రామానికి చెందిన పల్లెర్ల అంజయ్యను ఆ పార్టీ మండల 8వ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కార్యదర్శివర్గ సభ్యులుగా దయ్యాల నర్సింహ, ఏదునూరి మల్లేశం, అన్నంపట్ల కృష్ణ, కొండా అశోక్, కొండమడుగు నాగమణి, కమిటీ సభ్యులుగా సిలివేరు ఎల్లయ్య, పాండాల మైసయ్య, మోటె ఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, కొండాపురం యాదగిరి, మద్దెపురం బాల్‌నర్సింహ, కల్లెం లక్ష్మీనర్సయ్య, బొల్లెపల్లి లీల తదితరులను ఎన్నుకున్నారు.

### ఆర్థికసాయం అందజేత



మృతుడి కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న భగత్‌సింగ్ యూత్ సభ్యులు

గుండాల : మండల కేంద్రానికి చెందిన కొడపర్తి వెంకటేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుడి కుటుంబానికి గ్రామ భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో శనివారం రూ.11 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దేవరబోయిన మల్లేష్, మేకల మల్లేష్, ఎలికట్టె ప్రశాంత్, కొడపర్తి శేఖర్, సాయిప్రసాద్, శోభన్‌బాబు, భాస్కర్, నర్సింహ, రాజు, నరేష్, ప్రశాంత్, సోంమల్లయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

**మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం**

మోత్కూరు : ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన మోత్కూరు పట్టణానికి చెందిన లారీ డ్రైవర్ వారాల వెంకన్న కుటుంబానికి శనివారం సాయినగర్ కాలనీవాసులు రూ.17 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు బొడిగె విజయశ్రీహరి, బండారు వేణు, బండారు నవీన్, పల్లపు సమ్మయ్య, బండారు అంజయ్య, దామరోజు సోమలింగాచారి తదితరులున్నారు.

### వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయాలి

ఆలేరురూలర్ : వ్యవసాయ రంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోమటిరెడ్డి అనంతరెడ్డి కోరారు. ఆలేరులోని పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు ఉత్పత్తి చేసిన పంటకు గిట్టుబాటు ధర రాక అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. పాలకులు అవలంబిస్తున్న విధానాలతో అన్నదాతలు, కర్షకులు, కార్మికులు నష్టపోతున్నారని తెలిపారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జన్నె మల్లేష్, కార్యదర్శిగా వస్పరి బాల మల్లేష్, కోశాధికారిగా కొత్తపేట చంద్రయ్యను ఎన్నుకున్నారు.కార్యక్రమంలో బొడ్డు అబ్బయ్య, కడకంచి రాజయ్య, రవి, పంగ నాగరాజు, కరుణాకర్, శ్రవణ్ పాల్గొన్నారు.

# అడుగడుగునా గుంతలే !



జూలూరు -అలీనగర్ వద్ద గుంతలమయంగా మారిన రోడ్డు



పోచంపల్లి - నారాయణగిరి రోడ్డు ఇలా..

- అధ్వాన రహదారులతో అవస్థలు
- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు
- మరమ్మతులు చేయాలని వేడుకోలు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు నుంచి అలీనగర్, పెద్దగూడెం, పిలాయిపల్లి వరకు రోడ్డంతా అడగడుగునా గుంతలతో అధ్వానంగా మారింది. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ రోడ్డుకు నిధులు మంజూరైనా కాంట్రాక్టర్ సకాలంలో పనులు చేపట్టలేదు. ప్రభుత్వం మారిన తర్వాత రెండు నెలల క్రితం మట్టిపోసి వదిలేశారు. దాంతో వర్షాలు కురిసినప్పుడు రోడ్డంతా చిత్తడిగా మారి వాహనదారులు అవస్థలు పడుతున్నారు. అదేవిధంగా పోచంపల్లి నుంచి నారాయణగిరి వెళ్లే మార్గమధ్యలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. గుంతల్లో నీరు నిలిచి మడుగులను తలపిస్తున్నాయి. రాత్రి వేళలో గుంతలు గమనించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## 29న మాదిగల ధర్మ యుద్ధ సదస్సు



సమావేశంలో మాట్లాడుతున్న గోసంగి పరమేశ

మోటకొండూర్: మాదిగల ధర్మయుద్ధ సదస్సు ఈ నెల 29న నల్లగొండలో జరుగుతుందని ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి గోసంగి పరమేశ తెలిపారు. మండలంలోని చందేపల్లి లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయనమాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును తెలంగాణ సర్కారు కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆడెపు శ్రీనివాస్, బొట్ల గణేష్, లక్ష్మీనర్సయ్య, పెద్దరాజు, మహేష్, రత్నం, వెంకటయ్య పాల్గొన్నారు.

**మాదిగలను మోసం చేస్తున్న సర్కార్**

భువనగిరిటౌన్ : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బా రామకృష్ణ విమర్శించారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ఇటుకల దేవేందర్, సందల శ్రీనివాస్ మాదిగ, యాకర్ నర్సింగరావు, సోమారపు శంకర్, బండారి శివశంకర్, మద్దూరు జంగయ్య, భిక్షపతి ఉన్నారు.

## బీజేపీతోనే దేశం అభివృద్ధి



సభ్యత్వ నమోదులో పాల్గొన్న మాయ దశరథ

భువనగిరి : బీజేపీతోనే దేశం అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ అన్నారు. పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద శనివారం నిర్వహించిన ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రపంచ వ్యాప్తంగా దేశం కీర్తి ప్రతిష్టలు చాటి చేప్పేలా పాలన సాగిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే ఖిలా అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కానుకుంట్ల రమేష్ పట్నం కపిల్, శ్యాంసుందర్‌రెడ్డి, చందా మహేందర్ గుప్తా, బలరాం పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల నిర్మించాలని పాదయాత్ర




యాదగిరిగుట్టలోని వైకుంఠద్వారం వద్ద మల్లాపురం యువకులు, బీఆర్‌ఎస్ నాయకులు

యాదగిరిగుట్ట రూరల్, యాదగిరిగుట్ట: మల్లాపురం గ్రామంలో మెడికల్ కళాశాలను త్వరితగతిన నిర్మించాలని కోరుతూ బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం గ్రామం నుంచి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి పాదాల వద్దకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సర్వే నంబర్ 64లో 20 ఎకరాల స్థలాన్ని కళాశాల ఏర్పాటుకు కేటాయించిందని తెలిపారు. మెడికల్ కళా శాల భవన నిర్మాణాలు, ఇతర అవసరాలకు రూ. 183 కోట్లు విడుదల చేసిందన్నారు. కానీ నేటికీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయకుండా జా ప్యం చేస్తున్నారన్నారు. అనంతరం యాదాద్రీశుడి వైకుంఠ ద్వారం వద్ద 183 కొబ్బరికాలను కొట్టి, సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్‌కు కనువిప్పు కలిగేలా బుద్ధిని ప్రసాదించాలని స్వామివారిని వేడుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, నాయకులు గౌడ శ్రీశైలం, శేఖర్, శ్రీను, మల్లేష్, ఒగ్గు మల్లేష్, పిట్టల రాము, రాజు, బరిగె విజయ్, శ్రీశైలం, జహంగీర్, ఇండ్ల ప్రసాద్, దినేష్ రెడ్డి, ఇమామ్ పాల్గొన్నారు.

## 'జీనియస్'లో ఘనంగా పేరెంట్స్ డే వేడుకలు



వివిధ వేషధారణలో చిన్నారులు, చిత్రంలో పేరెంట్స్

భువనగిరి : పట్టణంలోని జీనియస్ హైస్కూల్‌లో శనివారం ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణరెడ్డి పాల్గొని మాట్లాడారు. బంధాలు, బంధుత్వాల గురించి చిన్నారులకు తెలియజేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. అనంతరం గ్రాండ్ పేరెంట్స్‌కు మ్యూజికల్స్ చైర్స్ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అంతకు ముందు గ్రాండ్ పేరెంట్స్ నృత్యాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పడాల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఏఓ రవి, అకాడమిక్ ఇంచార్జి జేయేష్, పీఈటీలు, ఉపాధ్యాయులు, గ్రాండ్ పేరెంట్స్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



పంతంగిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సింగిల్ విండో చైర్మన్ దామోదర్‌రెడ్డి

చౌటుప్పల్ రూరల్ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి కోరారు. మండలంలోని అంకిరెడ్డిగూడెం, పంతంగి, గుండ్లబావి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఓ ముత్యాల నాగరాజు, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్న గోని అంజయ్య, డైరెక్టర్లు బాతరాజు సాయిలు, బొడ్డు పద్మ, మాజీ చైర్మన్ చీరిక సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ సుర్వి మల్లేశం, బాతరాజు సత్యం, అంతటి రమేష్ పాల్గొన్నారు.

**పెద్దగూడెంలో..**

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని పెద్దగూడెం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం మాజీ సర్పంచ్ మన్నె పద్మారెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు పక్కీరు నర్సిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు కందాడి యాదిరెడ్డి, మాజీ ఎంపీటీసీ కన్నెమోని దానయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సీసీ వసంత పాల్గొన్నారు.

**రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దు**

ఆత్మకూరు(ఎం): రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఆత్మకూరు(ఎం), మొరిపిరాల, సర్వేపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ధాన్యం అమ్ముకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం పక్కీరయ్య, ఏఈఓ మనీష, సీసీలు లోడి భాస్కర్, వెంకన్న, మాజీ సర్పంచ్‌లు జన్నాయికోడె నగేష్, సుంకిశాల ఎల్లయ్య పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య సంఘం మండల, పట్టణ కమిటీల ఎన్నిక

వలిగొండ : ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ నూతన కమిటీలను శనివారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బెలిద నాగేశ్వర్, ఉపాధ్యక్షుడిగా గోరంటి రమేష్, ప్రధాన కార్యదర్శిగా అపిశెట్టి సంతోష్ , కోశాధికారిగా గజ్జెల అమరేందర్, పట్టణ కమిటీ అధ్యక్షుడిగా దోగిపర్తి సంతోష్తో పాటు మరికొంత మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు ఎన్నికల పరిశీలకులుగా బెజుగం సంతోష్ కుమార్ వ్యవహరించారు. కార్యక్రమంలో బచ్చు శ్రీనివాస్, బెలిద శ్రీనివాస్, పోకల రమేష్, చీకటిమల్ల వెంకటేశ్వర్లు, గౌరిశెట్టి అశోక్, పొద్దటూరు లక్ష్మీనర్సయ్య, బెలిద లక్ష్మీనర్సయ్య, కోడితాల నాగరాజు, పంతంగి కిష్టయ్య, గండె నర్సయ్య పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్‌లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలో గల మలక్‌పేట, కార్వాన్ మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలు అండర్ 17 విభాగంలో ప్రతిభ కనబర్చారని ప్రిన్సిపాల్ వెంకట్రావ్ శనివారం తెలిపారు. 3 కిలోమీటర్లు, 1500 మీటర్ల రన్నింగ్‌లో గణేశ్ ప్రథమ స్థానం, 200 మీటర్ల రన్నింగ్ పోటీల్లో గోవర్ధన్ ద్వితీయ బహుమతి, క్యారమ్స్‌లో రిషి, స్వాతిక్ ద్వితీయ,షాట్‌పుట్‌లో మణికంఠ విద్యార్థి తృతీయ బహుమతి, చెస్‌లో భాను ద్వితీయ బహుమతి సాధించారని తెలిపారు. ఆ విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు పీఈటీ హేమంత్‌కుమార్, సతీష్, ఏటీపీ శ్వేత, లక్ష్మి అభినందించారు.

## సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును అంగీకరించం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



కలెక్టర్ హనుమంతు కె. జెండగేతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : రామన్నపేట మండల ప్రజలకు హాని కలిగించే సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం స్పష్టం చేశారు. శనివారం పర్యావరణ పరిరక్షణ వేదిక సభ్యులతో కలిసి కలెక్టర్ హనుమంతు కే.జెండగే, అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్‌ను కలెక్టరేట్‌లో కలిశారు. ఈ నెల 23న జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు ముక్తకంఠంతో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకించారని తెలిపారు. ప్రజల అభిప్రాయాన్ని యథాతథంగా పంపించాలని, సంబంధిత రిపోర్టు ప్రతులను పర్యావరణ పరిరక్షణ వేదికకు అందజేయాలని కోరారు. ఎమ్మెల్యే వెంట పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జెల్లెల పెంటయ్య, కోకన్వీనర్ ఎండీ రెహాన్ నాయకులు మేక అశోక్‌రెడ్డి, జినుకల ప్రభాకర్, పల్లపు దుర్గయ్య, ఊట్కూరి నర్సింహ, పూస బాలకిషన్, ఎండీ జమీరొద్దీన్, ఎండీ అక్రం,ఫజల్‌బేగ్, కందుల హన్మంత్, పిట్ట రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ధర్నా



చౌటుప్పల్‌లోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట బైఠాయించిన విద్యార్థులు

చౌటుప్పల్ : విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు ఆరోపించారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులు ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీయింబర్స్‌మెంట్ నిధులు రాకపోవడంతో విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని, ప్రైవేటు కళాశాలలు మూతపడుతున్నాయని తెలిపారు. తక్షణమే నిధులు విడుదల చేయాలని, లేనిపక్షంలో మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో డీఏవో శ్రీనివాస్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పల్లె మధుకృష్ణ, తీగుళ్ల శ్రీనివాస్, జగన్‌నాయక్, దాసరి ప్రకాష్, రుద్రగోని మధు, రాము, నందు, విక్రం, అఖిల, అక్షయ, నందీశ్వర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ

మోత్కూరు: మోత్కూరు మండల ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ ఇటీవల ఎర్నియా వ్యాధితో బాధపడుతూ స్థానిక ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతేడిని శనివారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, జి.లక్ష్మీనర్సింహారెడ్డి, గుండగోని రామచంద్రు గౌడ్, నాయకులు ఎం.డి.సమీర్, జినుకల కనకయ్య పాల్గొన్నారు.

**మృతుడి కుటుబానికి..**

అడ్డగూడూరు : మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామ మాజీ వార్డు సభ్యురాలు పొన్నాల రాములమ్మ భర్త సాయిలు(85) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుడి కుటుంబాన్ని శనివారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కన్నెబోయిన గంగరాజు, సీనియర్ నాయకులు వల్లంభట్ల రవీందర్ రావు, బొమ్మగాని లక్ష్మయ్య, దామర్ల పిచ్చయ్య, భాస్కర్, యాదగిరి, మహేష్, లాదినేని పూర్ణచందర్ పాల్గొన్నారు.

## ఆలేరును సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ ధ్యేయం



ప్రభుత్వ విప్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చైతన్యరెడ్డి

యాదగిరిగుట్ట రూరల్: ఆలేరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐనాల చైతన్య రెడ్డి అన్నారు. గోదావరి జలాలతో చెరువులను నింపడాన్ని హర్షిస్తూ మండలంలోని మల్లాపురంలో శనివారం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంగ సత్యనారాయణ, గోపి శ్రీనివాస్, శిఖ అరవింద్, భూషోల్ల శ్రీనివాస్ ఉన్నారు.

**యూనిటీ కళాశాలలో ఓరియెంటేషన్ డే**

భువనగిరి రూరల్ : మండల పరిధిలోని రాయగిరిలో గల యూనిటీ పీజీ కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులకు శనివారం ఓరియెంటేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిటీ గ్రూప్ ఆఫ్ కాలేజ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డైరెక్టర్ పి.గోవర్ధన్ రెడ్డి, సోంచంద్, ప్రిన్సిపాల్ ఎంఎస్ సరిత, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ అంపటి శ్రీనివాస్, ఏఓ పి.సునిత, జి.సురేష్, వి.రాధ, పి.లతా, సంపత్, భరత్, నాగరాణి పాల్గొన్నారు.

**సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేయాలని వినతి**

భువనగిరిటౌన్: జిల్లా కేంద్రంతో పాటు చుట్టూ ఉన్న మండలాల్లో బీసీ సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొర్ల మోదీరాందేవ్ కోరారు. ఈ మేరకు శనివారం కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమాధికారి యాదయ్యకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వేముల అనిల్, భూక్య సంతోష్ నాయక్, గుండెబోయిన శంకర్ పాల్గొన్నారు.

**క్రిష్టియన్ ఫండ్ ఇవ్వాలి**

రాజాపేట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే క్రిష్టియన్ ఫండ్ ప్రతీ ప్రార్థనా మందిరానికి ఇవ్వాలని క్రైస్తవ పాస్టర్ల సంఘం కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు యోబు కోరారు. మండల కేంద్రంలోని కల్వరి యేసుక్రీస్తు ప్రార్థనామందిరంలో శనివారం నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో జైరాజు, బర్నబాసు, ప్రేమదాసు పాల్గొన్నారు.

**విద్యార్థులకు వ్యాసరచన పోటీలు**

రామన్నపేట : పోలీసు అమరవీరుల త్యాగాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని రామన్నపేట ఎస్ఐ పి.మల్లయ్య తెలిపారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.కార్యక్రమంలో కరస్పాండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బి.యాదగిరి ఉపాధ్యాయులు మురళీ,రశీద్, శ్రీనివాస్, నరేష్, ప్రవీన్ పాల్గొన్నారు.

**పశువులకు టీకాలు వేయించాలి**

గుండాల : సీజన్‌లో పశువులకు వచ్చే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని పశు వైద్యాధికారి డాక్టర్ యాకూబ్ కోరారు. శనివారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని నూనెగూడెం గ్రామంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ గంద మాధవరెడ్డి, వీఏ ప్రవీణ్, గోపాల మిత్రలు గోవిందు, కృష్ణ, నరేష్, శేఖర్, సోమశేఖర్ పాల్గొన్నారు.

**ఇందిరమ్మ కమిటీలు పారదర్శకంగా వేయాలి**

గుండాల : ఇందిరమ్మ గ్రామ కమిటీల్లో రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా వేయాలని సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండలంలోని మాసాన్‌పల్లిలో నిర్వహించిన గ్రామ శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బత్తిని భిక్షం, సోమయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

**బాధిత కుటుంబానికి మిత్రుల చేయూత**

రాజాపేట : మండల కేంద్రానికి చెందిన జెడల శేఖర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. శనివారం అతడి మిత్రులు తమవంతు చేయతగా రూ.లక్ష విలువైన ఫిక్స్‌డ్ బాండ్‌ను శేఖర్ కుమారుడి పేరున చేసి కుటుంబ సభ్యులకు అందజేశారు. తమ ప్రగాఢ సానుబూతిని తెలియజేస్తూ కుటంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

**మహాసభల పోస్టర్ ఆవిష్కరణ**

రామన్నపేట : వలిగొండ మండల కేంద్రంలో నవంబర్ 10,11 తేదీల్లో జరిగే డీవైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యుడు నాగటి ఉపేందర్ కోరారు. శనివారం రామన్నపేటలో మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మెట్టు శ్రవణ్, శానగొండ రాము, మునుకుంట్ల లెనిన్, కూరెళ్ల వినయ్‌చారి, గుండాల సుందర్, మేడి గణేష్, గట్టు జ్యోతీబసు, కూనూరు నరేష్ పాల్గొన్నారు.

**ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి**

ఆత్మకూరు(ఎం): ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగ నియామకాలకు నిలిపి వేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నల్ల చంద్రస్వామి అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఆయన వెంట నాయకులు మందుల లింగస్వామి, గట్టు రాములు, నల్ల బాలరాజు, మందుల విజయ్ పాల్గొన్నారు.

**మహా సభలను జయప్రదం చేయాలి**

గుండాల : మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో ఆదివారం నిర్వహించబోయే సీపీఎం మండల 6వ మహా సభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి మద్దెపురం రాజు కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహా సభలకు ఎం.డి.జహంగీర్‌తో పాటు జిల్లా కార్యవర్గం పాల్గొననున్నారని తెలిపారు. ఆయన వెంట సత్యనారాయణ, బాలయ్య, అంజయ్య, ఖలీల్, లింగయ్య, యాకన్న, సుదర్శన్ పాల్గొన్నారు.

**నిత్యావసర సరుకులు అందజేత**

చౌటుప్పల్ : సివియర్ డిసబులిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం కండరక్షీణిత వ్యాధిగ్రస్తులకు దాత కర్నాటి అనిల్-స్వప్న నిత్యావసర సరుకులు అందజేశారు. స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చౌటుప్పల్‌తోపాటు పరిసరాల్లోని 50మంది బాధితులకు ఒక్కొక్కరికీ సుమారుగా రెండు వేల రూపాయల విలువైన సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సివియర్ డిసబులిటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు కత్తుల బాలకృష్ణ, బాధితులు పాల్గొన్నారు.

**అనాథాశ్రమానికి...**

సంస్థాన్ నారాయణపురం: హైదరాబాద్‌కు చెందిన షేర్ ద విజన్ సేవా సంస్థ ట్రస్ట్ చైర్మన్ నారాయణ శనివారం పుట్టపాకలోని శ్రీ యాదాద్రి అనాథాశ్రమానికి రూ.2లక్షల విలువైన నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో ఆశ్రమం చైర్మన్ వర్కాల చంద్రశేఖర్, కార్యదర్శి రావిరాల మల్లేష్, ఉపాధ్యక్షులు చిట్యాల వెంకటేష్, గజం హనుమంతు, సభ్యులు కేశవరెడ్డి యాదవరెడ్డి, వనం స్వామి, గజం రమేష్, శ్రీనివాస్, మల్లేష్ పాల్గొన్నారు.

**దళారులపై చర్యలు తీసుకోవాలి**

వలిగొండ : ప్రభుత్వం నుంచి అనుమతులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులను దోపిడీ చేస్తున్న దళారులపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య కోరారు. శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన సీపీఎం సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సిర్పంగి స్వామి, చీర్క శ్రీశైలం రెడ్డి, కవిడే సురేష్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీలో చేరిక**

మోత్కూరు : ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చేపడుతున్న పలు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని వడ్డెర బస్తీకి చెందిన సుమారు 15 మంది యువకులు పల్లపు సాయి ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య సమక్షంలో శనివారం ఆ పార్టీలో చేరారు. వారిలో గొలుసుల లింగస్వామి, పల్లపు స్వామి, అలకుంట్ల వేణు, పల్లపు సాయి, పల్లపు సంజయ్, అలకుంట్ల గణేష్, గొలుసుల వెంకటేష్, పల్లపు వంశీ తదితరులున్నారు. కార్యక్రమంలో నాయకులు గౌరు శ్రీనివాస్, ఎడ్ల రాము, అన్నెపు సత్యనారాయణ, శ్రీను పాల్గొన్నారు.

**బెల్టు షాపులు మూసివేయించాలి**

బొమ్మలరామారం : మండలంలోని పిల్లిగుండ్ల తండా, మొండికుంట తండాల్లో బెల్టు దుకాణాలను మూసి వేయించాలని ఆయా తండాలకు చెందిన పలువురు యువకులు ఎస్ఐ శ్రీశైలాన్ని కోరారు. ఈ మేరకు తండాల్లో బెల్టు దుకాణాలు నిర్వహిస్తున్న వారిపై శనివారం ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. తండాల్లో మద్యనిషేధం విధించామని తెలిపారు.

**పంచాయతీ వర్కర్స్ మండల కమిటీ ఎన్నిక**

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలో శనివారం సీఐటీయూ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లా అధ్యక్షుడు భిక్షం, ప్రధానకార్యదర్శి ఈశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కలకొండ బాబు, గౌరవ అధ్యక్షుడిగా ఎండీ సలీం, ఉపాధ్యక్షులుగా శాపాక స్వామి, సిర్పంగి శంకరయ్య, ప్రధానకార్యదర్శిగా కొండమడుగు ఉపేందర్, కోశాధికారిగా కలకొండ లింగస్వామి, సహాయ కార్యదర్శులుగా శేఖర్, మహంకాళి శారద, కందాల శేఖర్, సుక్క హంసమ్మ, రమావత్ డిబ్లా, బలరాం, మహిళా కన్వీనర్లుగా కోట జయమ్మ, సబ్బు అరుణను ఎన్నుకున్నారు.

**మద్యం దుకాణాల తనిఖీ**

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని మద్యం దుకాణాలను ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం తనిఖీ చేశారు. మద్యం దుకాణాల నిర్వాహకులు సిండికేట్ అయ్యి హోల్‌సేల్‌గా మద్యం అమ్ముతూ అక్రమాలకు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపించారు. ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు వైన్ షాపుల నిర్వాహకులతో మాట్లాడుతుండగా.. ఉన్నతాధికారులు లేకుండా కింది స్థాయి సిబ్బంది ఏవిధంగా తనిఖీలు నిర్వహిస్తున్నారని పోలీసులను స్థానికులు ప్రశ్నించారు. దీంతో ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.